కార్మికులు ఐక్యంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ లావణ్యాగౌడ్

మేడ్చల్: ఏ రంగంలో పని చేసినా కార్మికులు ఐక్యంగా ఉండాలని మేడ్చల్ ఎస్‌ఐ లావణ్యాగౌడ్ అన్నారు. మేడ్చల్ లో నిర్వహించిన పెయింటర్స్ యూనియన్ సమావేశంలో పాల్గొని కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఉపాధి కోసం వివిధ ప్రాంతాల నుండి మేడ్చల్ వచ్చి పెయింటింగ్ కార్మికులు యూనియన్‌గా ఏర్పడి కలిసికట్టుగా నడవడం మంచి పరిణామమమని అన్నారు. పనిలో ఒకరికొకరు అండగా ఉంటూ అందరినీ కలుపు కొని సూచించారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు సీహెచ్ యాదగిరి,సభ్యులు నవీన్, రవి, అనిల్, రాజు, తది తరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఘట్‌కేసర్: అంకుషాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000–01 విద్యాసంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక శ్రీనిధి రిసార్ట్స్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యా, ఉద్యోగ రీత్యా విడిపోయిన వారంత తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళి



పూలమాల సమర్పిస్తున్న దుర్గారాజ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్

ఘట్‌కేసర్: పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో పూలమాల సమర్పణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కొర్రెముల్ పంచాయతీ మాజీ సభ్యుడు ఎరుకుల దుర్గరాజ్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్‌గౌడ్, కిశోర్‌గౌడ్, మధుగౌడ్, అశోక్‌గౌడ్, చిన్న శ్రీనివాస్‌గౌడ్, ప్రదీప్, సురేశ్, రమేశ్ పాల్గొన్నారు.

పిల్లల పార్కు ప్రారంభం

ఘట్‌కేసర్: పట్టణంలోని ఆరో వార్డు బ్రూక్‌బాండ్ గ్రౌండ్‌లో చిన్న పిల్లల పార్కును ఆదివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ పావనీంజగయ్య, వైస్ చైర్మన్ మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరూప యోగంగా ఉన్న గ్రౌండ్‌లో చిన్న పిల్లల కోసం ఆట పరికరాలను ఏర్పాటు చేశామన్నారు.

శ్రీశైలానికి మహా పాదయాత్ర



మేడ్చల్ రూరల్: మండలంలోని రావల్‌కోల్ గ్రామానికి చెందిన శివస్వాములు ఆదివారం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మహా పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. గురుస్వాములు మామిండ్ల వెంకటేశ్ యాదవ్, ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివ దీక్ష పూర్తి చేసుకున్న 21 మంది మాలదారులు ఆదివారం ఇరుముడి కట్టుకుని గ్రామం నుండి మహా పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మండల వైస్ ఎంపీపీ గోపని వెంకటేశ్, గ్రామ నాయకులు స్వాములను సన్మానించారు.

ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి



పన్నులు చెల్లించాలని వివరిస్తున్న కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆదివారం కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ పన్నులు చెల్లించాలని ప్రజలకు కమిషనర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ సంవత్సరం లక్ష్యాన్ని చేరుకొని జవహర్‌నగర్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుదామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, శ్రీదేవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి విజయానికి కృషిచేయాలి

అల్వాల్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు అన్నారు. ఆదివారం అల్వాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. దేశంలో మరోసారి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని ఆయన కోరారు. పి.హరీశ్‌రెడ్డి, వెంకటేష్, సి.సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

మేడ్చల్ రూరల్: మేడ్చల్ పట్టణంలోని ఓ వైన్ షాప్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎల్ఎన్ లిక్కర్ మార్ట్ ముందు 30–35 ఏళ్ల మధ్య వయస్సు గల వ్యక్తి పడి ఉండడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా వ్యక్తి మరణించినట్లు గుర్తించి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని ఎస్ఐ తెలిపారు.

మేడ్చల్ రైల్వే స్టేషన్‌కు మహర్దశ!

- 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకానికి ఎంపిక
- రూ.9 కోట్లతో అభివృద్ధి పనులు
- నేడు వర్చువల్‌గా ప్రారంభిచనున్న ప్రధాని నరేంద్ర మోదీ



మేడ్చల్ రైల్వేస్టేషన్

మేడ్చల్: దేశంలోని రైల్వే స్టేషన్లను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకం కింద మేడ్చల్ రైల్వే స్టేషన్ ఎంపిక కావడంతో మేడ్చల్ స్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. దక్షిణ మధ్య రైల్వేలో మేడ్చల్ రైల్వే స్టేషన్ పురాతనమైనది. ఉత్తర భారత దేశాన్ని సికింద్రాబాద్ నుంచి కలిపే దారుల్లో మేడ్చల్ రైల్వేలైన్ ఒకటి.

గతమెంతో ఘనం..

గతంలో మేడ్చల్ పరిసర ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించిన మేడ్చల్ స్టేషన్ వసతులు, మీటర్ గేజ్ కారణంగా కొద్దిగా వెనుకబడినప్పటికీ తిరిగి ఊపందుకుంటోంది. హైదరాబాద్ నగరానికి చదువుకోవడానికి వెళ్లాలన్నా, కూరగాయాలు, పాలు తరలించాలన్నా, ఉద్యోగాలకు వెళ్లాలన్నా ప్రధాన రవాణా మార్గం రైల్వేగా ఉండేది. మారిన పరిస్థితులు, పెరిగిన రోడ్డు మార్గాలు, అప్‌డేట్ కాని రైల్వే కారణంగా మేడ్చల్‌లో రైలు ప్రయాణికులు కొంత మేర తక్కువయ్యారు.

- అయితే, గత 15 ఏళ్లుగా మేడ్చల్ మార్గాన్ని రైల్వే శాఖ అభివృద్ధి చేస్తుండటంతో పూర్వ వైభవం సాధించే దిశలో అడుగులు పడుతున్నాయి.
- మేడ్చల్ రూట్‌ను మీటర్ గేజ్ నుంచి బ్రాడ్ గేజ్ గా మార్చడం, పూర్తిగా విద్యుద్ధీకరించడం, స్టేషన్‌లో వసతులు పెంచడం, ఎంఎంటీఎస్ 2వ దశ కింద మేడ్చల్ నుంచి సికింద్రాబాద్, ఫలక్‌నుమా, ఉందానగర్ వరకు ఎంఎంటీఎస్ రైలు ఏర్పాటుతో ప్రయాణికుల సంఖ్య పెరిగింది.
- మేడ్చల్ రూట్‌లో ఇతర రైళ్ల సంఖ్య పెరగడం, స్టేషన్‌లో ఆగే రైళ్లు ఎక్కువ కావడంతో రోజు రోజుకూ అభివృద్ధి దిశలో నడుస్తోంది.



'అమృత్ భారత్ స్టేషన్' ద్వారా మారనున్న మేడ్చల్ స్టేషన్ ముఖచిత్రం (రైల్వేస్ నమూనా చిత్రం)

నేడు ప్రధాని శంకుస్థాపన

మేడ్చల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఉదయం వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేస్తారని రైల్వే అధికారులు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు చెప్పారు.

ఇప్పటికే అన్ని వసతులు:

మేడ్చల్ రైల్వే స్టేషన్‌లో 5 ప్లాట్ ఫారాలు ఉన్నాయి. అన్ని ప్లాట్ ఫారాలను కలిపే విధంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఉన్నాయి. ఎంఎంటీఎస్ రైళ్ల ప్రారంభ సమయంలో స్టేషన్ లో రిజర్వేషన్ కౌంటర్, మిగతా అన్ని వసతులు కల్పించారు. స్టేషన్‌ను అందంగా తయారు చేశారు.

అమృత్ భారత్ స్టేషన్‌తో మహర్దశ..

కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ల ఆధునీకరణ కోసం చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ల పథకం కింద మేడ్చల్ రైల్వే స్టేషన్ ఎంపికయ్యింది. దీంతో ఈ పథకం కింద రూ.9 కోట్లు వెచ్చించి స్టేషన్‌ను పూర్తిగా అభివృద్ధి చేయనున్నారు. ప్రధానంగా స్టేషన్‌లో ప్రయాణికుల కోసం రెండు లిఫ్టులు, ఒక ఎస్కలేటర్, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాట్లు, ఉద్యానవనాలు ఏర్పాటు చేసి అన్ని రకాల ఆధునిక వసతులు కల్పించనున్నారు.

అన్ని రైళ్లను ఆపాలి..

మేడ్చల్ రైల్వే స్టేషన్ మీదుగా ఎన్నో సూపర్ ఫాస్ట్ రైళ్లు వెళ్తున్నా అవి మేడ్చల్ లో ఆగకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు సికింద్రాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది. తిరుపతి, అజ్మీర్ తదితర ప్రాంతాలకు వెళ్లే రైళ్లు మేడ్చల్‌లో ఆపాలని ప్రయాణికులు కోరుతున్నా వాటికి స్టాప్ సదుపాయం కల్పించడంలేదు. అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు మేడ్చల్‌లో నిలిపితే రైల్వే సేవలు ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం ఉంది.

దుమ్మురేగుతున్న ఉప్పల్ రోడ్డు



ఉప్పల్: ఉప్పల్ ప్రధాన రహదారి దుమ్మురేగుతోంది. నిత్యం ఇక్కడ ప్రజలు దుమ్ముతో నరక యాతన అనుభవిస్తున్నారు. ఉప్పల్ వరంగల్ జాతీయ రహదారిపై ప్రయాణం నరక ప్రాయంగా మారుతోంది. ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు దాదాపుగా ఆరు కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా మట్టికొట్టుకు పోయి గుంతలు పడి బీభత్సంగా మారింది. ఎండలు ముదురుతుండటంతోమట్టి రోడ్ల మీద దుమ్ము రేగుతూ వాహనాలు ముందుకు వెళుతుంటే వెనుక ప్రయాణించే వారికి ఇబ్బందిగా మారింది. ఇక ద్విచక్ర వాహనదారుల , కాలినడకన వెళ్లే వారి పరిస్థితి చెప్పనక్కర్లేదు. దీనికి తోడు ట్రాఫిక్ చుక్కలు చూపుతోంది. ఉప్పల్ నుంచి వరంగల్ వెళ్లడానికి, యాదాద్రికి ఇదే ప్రదాన రహదారి కావడంతో నిత్యవాహనాలతో ఈ రహదారి బిజీగా ఉంటుంది. దీనికి తోడుగా శుభ కార్యాలయితే వివిపిల తాకిడితో ఈ దారి పూర్తిగా ట్రాఫిక్‌లో చిక్కుకుని విల విల లాడుతోంది. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా దాదాపుగా ఆరు సంవత్సరాలుగా ఈ రహదారి పరిస్థితి ఘోరంగా మారింది. కారిడార్ పనులు నత్తనడకన నడుస్తుండటంతో ఈ దారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. రోడ్లు వేసే వరకు ప్రత్యమ్నాయ చర్యగా కనీసం దుమ్ము రేగకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రయాణికులు వేడుకుంటున్నారు.

టెక్నో ఫెస్టులు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు రేకెత్తిస్తాయి



ఏయూ టెక్నో సదస్సులో మాట్లాడుతున్న మణికాంత్

ఘట్‌కేసర్: టెక్నో ఫెస్టులు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు రేకెత్తిస్తాయని, ఆవిష్కరణలకు మూలకారణమని మైక్రోసాఫ్ట్ సీనియర్ విశ్లేషకుడు మణికాంత్ అన్నారు. ఆదివారం వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో (ఏయూ)లో జాతీయ స్థాయి టెక్నో–కల్చరల్ ఫెస్ట్ దక్ష–3.0 ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అతిథి ఫిన్‌టెక్, ప్రాప్‌టెక్, హెల్త్‌టెక్ నిపుణులు హను యెద్లూరి మాట్లాడుతూ టెక్నో సదస్సులు విద్యార్థుల జ్ఞానాన్ని పెంచుతాయని, ప్రయత్నం విఫలం కావచ్చు కాని చివరకు విజయం సాధిస్తారన్నారు. సదస్సుకు భారతదేశంలోని 175 కళాశాలల నుండి 5 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో సీఎస్ఈ డీన్ విష్ణుమూర్తి, డైరెక్టర్ శ్రీనివాస్, సదస్సు కన్వీనర్ రాజశేఖర్, కోకన్వీనర్లు రవీందర్‌రెడ్డి, స్వప్నగౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి తాగునీరందిస్తాం



జవహర్‌నగర్‌లో మంచినీళ్ల కనెక్షన్ ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్

జవహర్‌నగర్: ప్రజా ప్రభుత్వంలో ప్రతీ ఇంటికి తాగునీరందిస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్‌లోని 28వ డివిజన్‌లో కార్పొరేటర్ కారింగుల నిహారికగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్‌లతో కలసి మిషన్‌భగీరథ మంచినీళ్ల కనెక్షన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్(జంగయ్య) యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని ఆరు గ్యారెంటీలను అమలు చేసి నిరుపేదల బతుకుల్లో చిరునవ్వు చూస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మొద్దని రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని సీట్లను కైవసం చేసుకుంటున్నారు. జవహర్‌నగర్‌ను అన్ని విధాల అభివృద్ధి పరిచే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ కాంగ్రెస్ నాయకులు దయాకర్‌చారి, చంద్రశేఖర్, స్వామి, చెన్నారెడ్డి, రాజు, యాకచారి, 28వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ నర్సింహారావు



వాణిదేవికి మెమొంటోను అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

బోడుప్పల్: భారత దేశంలో ఆర్థిక సంస్కరణలకు పునాదులు వేసింది మాజీ ప్రధాన మంత్రి పీవీ నర్సింహారావు అని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. బోడుప్పల్ అఖిల బ్రాహ్మణ వికాస సమితి భవనంలో ఆదివారం పీవీ నరిసింహారవు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరం, పీవీ నర్సింహారావుకు నివాళులు అర్పించే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి భారతీయులకు ఆర్థిక ఫలాలు అందించిన ఘనత వీపీకే దక్కుతుందన్నారు. పీవీ మెమోరియల్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ ఎన్.వి. సుధా కిరణ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆయన చేసిన సేవలను గుర్తించి భారత రత్న ఇవ్వడం సంతోష దాయకమన్నారు. కార్యక్రమంలో పీవి ప్రభాకర్‌రావు, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, బోడుప్పల్ అఖిల బ్రాహ్మణ వికాస సమితి అధ్యక్షులు యేలూరి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



సీసీ రోడ్డు పనుల శంకుస్థాపనలో పాల్గొన్న మేయర్

బోడుప్పల్: మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తున్నట్లు బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. 11వ డివిజన్‌లోని తిరుమల మెడోస్ కాలనీలో రూ 30లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని డివిజన్‌ల్లో మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పారిశుధ్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడిం చారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్యగౌడ్, మాజీ వైస్ ఎంపిపి కొత్త చక్రపాణిగౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, కాలనీవాసులు శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, స్వప్న, పాండురంగ, శేఖర్ రాజు, కుమార్ పాల్గొన్నారు.

'ఉప్పల్'ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని ఓయూ క్యాంప్–3లో ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. డివిజన్‌లోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఓయూ క్యాంపు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు బీవీ. చారి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కారు దిగిన కార్పొరేటర్లు

- జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్‌కు బీటలు
- డిప్యూటీ మేయర్‌తో సహా 15మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం
- మరో వారం రోజుల్లో మేయర్ ఎన్నిక కార్పొరేటర్లు



కాంగ్రెస్‌లో చేరిన డిప్యూటి మేయర్ శ్రీనివాస్, 15 మంది కార్పొరేటర్లు

జవహర్‌నగర్: జవహర్‌నగర్ బీఆర్ఎస్ కార్పొరేటర్లు మూకుమ్మడిగా కారుదిగి హస్తం గూటికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ జవహర్‌నగర్ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్‌ల సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. గత రెండు నెలలుగా జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మేయర్ మేకల కావ్యపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు తిరుగుబావుట ఎగురవేసి కాంగ్రెస్‌తో చేయి కలిపి అవిశ్వాసం ఏర్పాటు చేసి పంతం నెగ్గించుకున్నారు. ఆదివారం ఆకస్మాత్తుగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

అధికారం ఎక్కడుంటే అక్కడే ...

జవహర్‌నగర్‌లో మొదటి నుండి నాయకులు అధికారం ఎక్కడుంటే అక్కడే ప్రజాప్రతినిధులు ఉంటున్నారు. గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ అధికారంలో ఉండడంతో అక్కడే నాయకులంతా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేయర్, డిప్యూటి మేయర్‌తో సహా 27 మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌కు చెందినవారే ఉన్నారు. వారంతా బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేసి ఎమ్మెల్యే వైపు నిలబడ్డారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇక్కడ ఉన్న వారంతా ఎక్కువ శాతం ప్రభుత్వ భూములపైనే ఆధారపడడంతో వారంతా విధిలేని పరిస్థితుల్లో వ్యాపారాలు సజావుగా సగాలంటే అధికార పార్టీవైపు అడుగులేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మలుపుతిరుగుతున్న జవహర్‌నగర్ రాజకీయం

10 సంవత్సరాల క్రితం జవహర్‌నగర్‌లో నాయకులంతా కాంగ్రెస్ కండువాతో ఉన్నవారే. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక వారంతా గులాబీ తీర్థం పుచ్చుకుని వారి పదవులను కాపాడకుంటూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మేడ్చల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఉన్నా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో అంతాతారుమారైంది.

పట్టించుకోని ఎమ్మెల్యే మల్లారెడ్డి...

జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్‌ను దింపి కాంగ్రెస్ మేయర్‌ను చేయాలని ప్రయత్నిస్తున్నా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాత్రం పట్టించుకోలేదు. మేడ్చల్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అవిశ్వాసాన్ని కాపాడుకున్నా జవహర్‌నగర్‌లో మాత్రం కాపాడుకోవడంలో ఎమ్మెల్యే విఫలమైయ్యారు. దీంతో చాలా మంది కాంగ్రెస్ వైపు వెళ్లడానికి దారులు ఏర్పడ్డాయి.

జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఖాళీ...

జవహర్‌నగర్‌లో కార్పొరేషన్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు చెందిన ఒకే ఒక కార్పొరేటర్ నిహారికగౌడ్ ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 17కు చేరింది. దీంతో కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీదే పై చెయి కానుంది. మాజీ మేయర్ మేకల కావ్యతో పాటు 10 మంది బీఆర్ఎస్ వైపు ఉండగా 17 మంది కాంగ్రెస్ వైపు నిలబడ్డారు.

మేయర్ పై ఎన్నికపై సస్పెన్స్ ...

నేడో రోపో జిల్లా కలెక్టర్ మేయర్ ఎన్నికకు తేదీ ప్రకటించనున్నారు. నిన్నటి వరకు బీఆర్ఎస్‌లో ఉన్న 18వ డివిజన్ కార్పొరేటర్ శాంతిగౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో కాంగ్రెస్ అధినాయకుల మద్దతు పూర్తిగా అవసరముంది. ఇప్పటికే 28వ డివిజన్ కార్పొరేటర్ నిరహారికగౌడ్ కాంగ్రెస్‌లో ఉండడంతో ఎవరికి మేయర్ పదవి వరించనుందో వేచిచూడాల్సిందే.

అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు శక్తి



ఘట్‌కేసర్‌లో రాజ్యంగ ప్రతులను అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

ఘట్‌కేసర్: అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు శక్తి అని మేడ్చల్ జెడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం నిర్వహించిన పూలమాల సమర్పణ కార్యక్రమానకి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ దేశంలోని సబ్బండ వర్గాల హక్కుల కోసం సాధన కోసం పేదలకు ఓటు అనే ఆయుధాన్ని అందజేశాడన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజ్యాంగం ప్రతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహేశ్‌గౌడ్, అరుణ్‌కుమార్, కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

వీఏవీ ప్రసాద్ క్రికెట్ అకాడమీ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కోచ్ ప్రసాద్

ఘట్‌కేసర్: కాచవానిసింగారంలోని ఆల్ఫా క్రికెట్ గ్రౌండ్‌లో ''వీఏవీ ప్రసాద్ క్రికెట్ అకాడమీ''ని ఆదివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఔత్సాహిక ఆటగాళ్లకు క్రికెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యం చేకూర్చే శిక్షణ అందించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, అనంతరెడ్డి, కోచ్ ప్రసాద్, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, సతీశ్‌గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ట్రాఫిక్ నిబంధలనపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ వెంకట్‌రెడ్డి

మేడ్చల్ రూరల్: యువత వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ యువత ట్రాఫిక్ రూల్స్ విధిగా పాటించండంతో పాటు ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ నర్సింహ్మారెడ్డి, సెక్రటరీ త్రిశూల్‌రెడ్డి, కోశాధికారి త్రిలోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం, డీన్ రామదాసు పాల్గొన్నారు.